నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 23, డిసెంబర్ 2023
పేజీలు: 04



## కొడకొండ్లలో
# దుప్పట్లు పంపిణీ
## పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి

కొడకండ్ల (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 22:

మండల కేంద్రంలో దుప్పట్ల పంపిణీ చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో మోకిరాల దివ్య- యాకేష్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...మానవ సేవే మాధవ సేవగా భావించి నిరుపేదలైన వారిని గుర్తించి చలికాలంలో వారికి అవసరమైనటువంటి దుప్పట్లను సమకూర్చిన మిగతా 2లో..





## ఐక్య ఫౌండేషన్ సేవలు
# మరువలేనివి

- ముద్విన్ ప్రభుత్వ పాఠశాల అబివృద్ధి కొరకై రూ.1లక్ష విరాళం
- ఐక్యత ఫౌండేషన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

2లో..



## ప్రమాదకరంగా బోనకల్
# ఆర్అండ్‌బీ బ్రిడ్జి

- పట్టీ పట్టనట్టు వదిలేస్తున్న అధికారులు
- ప్రమాదాలు జరుగుతున్నా చూసీచూడనట్టు ఉంటున్న అధికారులు
- ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించాలి

బోనకల్ ప్రతినిధి, మాగి ముఖేష్
(నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 22:

బోనకల్ మండలలోని ఫ్లైఓవర్ ప్రమాదకరంగా మారింది. అధికారులు సైతం పట్టించుకోకుండా చూసి చూడనట్లుగా తిరుగుతున్నారు. నిత్యం రవాణా జరుగుతూ ఉన్న ఈ బ్రిడ్జి మీద ఎన్నో మిగతా 2లో..



# కొడకండ్లలో దుప్పట్లు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి..)

దివ్య యాకేష్ దంపతులను అభినందించారు..ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల మల్లారెడ్డి , వెంగళరావు , బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార, మండల పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు,మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రమాదకరంగా బోనకల్ ఆర్అండ్‌బీ బ్రిడ్జి




(మొదటిపేజీ తరువాయి..)

ప్రమాదాలు కూడా చోటు చేసుకోవచ్చని మండలంలోని ప్రజలందరూ కోరుతున్నారు.ఇకనైనా బ్రిడ్జిని మరమ్మతులు చేయించి ప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నారు.వైరా నుండి జగ్గయ్యపేట వరకు నిత్యం ఎన్నో వాహనాలు రాకపోకలు సాగుతుండగా అధికారులు సైతం పట్టించుకోకుండా వారి పనులు వారే చేసుకుంటూ తిరుగుతున్నారు.బ్రిడ్జి నిర్మాణం జరిగి ఎన్నో ఏళ్లు గడుస్తున్నా దానిమీద జరిగే ప్రమాదాలను సైతం పట్టించుకోకుండా వదిలేశారు.ఇకనైనా ఈ వంతెనకు మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాలను అరికట్టవలసిందిగా మండలంలోని ప్రజలు అధికారులను కోరనైనది.ఆర్ అండ్ బి బ్రిడ్జి నందు గుంతలుగా ఉండి పైన సువ్వలు బయటికి వచ్చిన పరిస్థితి కానొస్తుంది ఆ గుంతల వలన వాహనదారులు ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది.ఇంత మటుకు దానిని పట్టించుకోని దాఖలాలు లేవు ఆర్.అండ్.బి అధికారులు ఇప్పటికైనా దానిని గమనించి తగిన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సిద్ధార్థ హైస్కూల్‌లో ఘనంగా
# గణిత దినోత్సవ వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22:**

శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో శుక్రవారం సిద్ధార్థ హై స్కూల్లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్లీజ్ పోటీలు, టాలెంట్ టెస్టులు చార్టుల ద్వారా గణిత విన్యాసాలు గణిత ప్రతిభ ప్రదర్శనలు తదితర విషయాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్, హెచ్ఎం ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఏ పని చేయాలన్నా లెక్కలతోనే మొదలవుతుందని, ప్రతి ఒక్కరికి



గణితం పై అవగాహన పట్టు ఉండాలని తెలిపారు. అదేవిధంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు.వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ సేవలు మరువలేనివి



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 22:**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం నిరంతరం స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వంగూరు మండల పరిధిలోని ముద్వేల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఐక్యత ఫౌండేషన్ ముందుకు రావడం జరిగింది. తక్షణ సహాయంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 1 లక్ష విరాళంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు సురక్షిత త్రాగునీటికై వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేకంగా హామీ ఇచ్చారు. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యనభ్యసించిన ముద్విన్ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయంగా ఎల్లవేళలా సహకరిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కు మారుతున్న డిజిటల్ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. డిజిటల్ పరిస్థితులకు అనుకూలంగా స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది.

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... మారుతున్న ఆధునిక టెక్నాలజీ పరిస్థితులకు అనుగుణంగా కార్పొరేట్ చదువులకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవల ద్వారా ముందుకెళ్తున్నామన్నారు. ప్రస్తుత టెక్నాలజీకి తగ్గట్టుగా మన పాఠ్య పుస్తకాలలో ఉన్న సబ్జెక్టును లెసన్స్ వైజ్ గా విభజించి ఒక్కో లెస్సన్ కి ఒక క్యూఆర్ కోడ్ రూపొందించడం జరిగిందన్నారు. ఆ సిలబస్ మొత్తం సారాంశం అక్కడ ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయడం ద్వారా మనకు వీడియో రూపంలో వచ్చేల పొందుపరచడం జరిగిందన్నారు. పాఠ్యాంశాన్ని వీడియో రూపంలో చూస్తూ వినడం ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకొని నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. మన నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఉపాధ్యాయులు చంద్రయ్య, పాఠశాల చైర్మన్ కంగారు నర్సింహ, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కపోతు మధు, ఉపాధ్యక్షుడు వల్లభ్దాసు నరసింహ, మాజీ సర్పంచ్ యాదయ్య, నక్క పోతు నరసింహ, ఎన్ఎయూఐ అధ్యక్షుడు ప్రవీణ్, సురేందర్ రెడ్డి, నరసింహ, ప్రవీణ్, సురేష్, మహేష్, శ్రీశైలం, యాదయ్య, మల్లేష్, వెంకటేష్, నారాయణరెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.







# గ్యాస్ ఈకేవైసీ కోసం బారులు తీరిన లబ్దిదారులు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు
- అవగాహన కల్పించడం ఎంతైనా అవసరం

**అచ్చంపేట నియోజకవర్గం ( నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 22**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం లోని భారత్ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీని వెంటనే చేసుకోవాలని పుకార్లు రావడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో భారత్ గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ లబ్ది దారుల తో ఈకేవైసీ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు చెప్తున్నా గ్యాస్ ఏజెన్సీ లు లబ్ది దారులకు అవగాహన కల్పించడం లో విఫలం చెందారని లబ్ది దారులు ఆరోపిస్తున్నారు. ఈకేవైసీ లేకుంటే రూ.500లకే గ్యాస్ రాదని వదంతులు సృష్టిస్తున్నట్లు వదంతులు వినపడు తున్నాయి. దీంతో తీవ్ర చలిని సైతం లెక్క చేయకుండా వినియోగదారులు గ్యాజ్ ఏజెన్సీల వద్ద బారులు దీరుతున్నారు. మండల పరిధి లోని గ్రామాల నుంచి ఈకేవైసీ కోసం ఏజెన్సీల వద్దకు వందలాదిగా వస్తున్నారు.గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఉదయం 6గంటలకే లైన్ కడుతున్నారు. ఈకేవైసీ వెంటనే చేసుకోవాలని పెద్దఎత్తున ప్రచారం జరుగుతుండటంతో వృద్దులను, తల్లులను తీసుకుని కొడుకులు ఏజెన్సీలకు చే రుకుంటున్నారు. గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరున ఉంటే వారే కేవైసీ చేసుకోవాల్సి ఉంటుంది . వారికి బదులుగా క్యూ లో వారి వారి పెద్దలను కూడా,చంటి పిల్లల తల్లులు ఏజెన్సీల వద్ద క్యూలో నిలబెడుతున్నారు. కొందరు వారికి ఉన్న వసతుల వారీగా వారు వచ్చి క్యూ లో నిల బడుతున్నారు. ఈకేవైసీ నిరంతర ప్రక్రియ అని ఏజెన్సీల వద్ద బోర్డులు పెట్టినా ప్రజలు పట్టించుకోవడం లేదంటున్నారు. మొత్తం మీద ఈ కే వై సీ నిరంతర ప్రక్రియ గా ఉంటుందనీ చివరి తేదీ అనేది లేదనీ సోషల్ మీడియా లో ప్రచారం అవుతున్నా గ్యాస్ ఏజెన్సీలు మాత్రం లబ్ది దారుల కు అవగాహన కల్పించడంలో విఫలం చెందారని లబ్ది దారులు అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా రూ.500లకే గ్యాస్ ఇస్తుందని, ఈకేవైసీ చేసుకున్న వారికే గ్యాస్ సబ్సిడీ వస్తుందనే పుకార్లతోనే ఇలా క్యూ కడుతున్నారు. ఇప్పటికైనా సర్పంచ్లు కానీ, కార్యదర్శులు కానీ దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్యాస్ ఏజెన్సీల వారు కోరుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి గ్యాస్ ఏజెన్సీ ల వారే నిర్వహించాలని సోషల్ మాద్యమాల లో ప్రచారం జరుగుతోంది. ఈకైవైసీ చేసుకోకపోతే రూ.500కే గ్యాస్ రాదని, త్వరగా చేసుకోవాలని ఊర్ల లో చెబుతున్నారు.అచ్చంపేట మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు వ్యవసాయ పనులు మానుకొని ఈ కే వై సీ కొరకు క్యూ లో నిలబడి వేసారు కొచ్చినట్లు లబ్ది దారులు మాట్లాడుకుంటున్నారు. ప్రతీ రోజూ లబ్ది దారులు పెరుగు తున్నారు. కానీ గ్యాస్ ఏజెన్సీ లు లబ్ది దారుల ఇండ్ల దగ్గరకే వెళ్ళి ఈ కే వై సీ చేయించాలని ప్రభుత్వం చెప్తున్నా ఏజెన్సీ లు మాత్రం లబ్ధి దారుల ఇండ్ల దగ్గరకు మాత్రం వెళ్ళి చేయటం లేదు అని లబ్ధి దారులు ఆరోపిస్తున్నారు. ఉదయం ఐదు , ఆరు గంటల నుండే లబ్ధి దారులు క్యూ లో నిల బడుతున్నారు.ఈకేవైసీ చేయకపోతే రూ.500లకే గ్యాస్ రాదని గ్రామీణ ప్రాంతాల లో ప్రజలు అంటున్నారు. ఈకేవైసీ నిరంతర ప్రక్రియ గా వినియోగ దారుల కు అవగాహన కల్పించలేక పోయారు.కాబట్టి కార్యాలయం ముందు తెల్లవారక ముందునుండే వారి స్వంత పనులు వదులుకొని ఎవరి పేరు మీద ఉందో వారు బారులు తీరి నిలబడి ఉన్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పట్టణం లోని భారత్ గ్యాస్ కార్యాలయం లో ఉదయం 5గంటలకే వచ్చి 6గంటల కల్లా ఏజెన్సీకి చేరుతున్నారు. వదంతులు నమ్ముతూ ప్రజలకు తీవ్ర చలిలోనే కేవైసీ కోసం వస్తున్నారు. నిర్వాహకులు మాత్రం ఇది నిరంతర ప్రక్రియ అని, ఈకేవైసేఈ ఎప్పుడైనా చేయించుకోవచ్చని చెబుతున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.500లకు గ్యాస్ ఇస్తుందో లేదో అని వినియోగదారులు ఏజెన్సీల వద్దకు పరుగు పెడుతున్నారు. దీనిపై తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని, వినియోగదారులంతా ఒకేసారి వస్తుండడంతో సేవల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు వాపోతున్నారు. ఈకేవైసీ నిరంతర ప్రక్రియ అని కార్యాలయం బయట నోటీసు బోర్డు పెట్టాం. ఇక్కడికి వస్తున్న వారికీ చెబుతున్నాం. రూ.500లకు గ్యాస్ గురించి మాకు మార్గదర్శకాలు రాలేదు. ఈకేవైసీ అందరిదీ తప్పకుండా పూర్తి చేస్తాం. కావున ప్రజలు వారి అవసరాల మేరకు ఎప్పుడైనా వచ్చి ఈకేవైసీ చేయించుకోవచ్చు.

## పల్లవి ప్రశాంతుని బేషరత్‌గా విడుదల చేయాలి!

- తెలంగాణ రైతు బిడ్డ విజేతగా నిలిస్తే ఇంత కక్షసాదింపా?
- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ఫోకస్ న్యూస్ డిసెంబర్ 23 (సిద్దిపేట టౌన్ న్యూస్)**

బిగ్ బాస్ విజేత పల్లవి ప్రశాంత్ అక్రమ అరెస్టును కండిస్తున్నామని అతన్ని బేషరత్ గ విడుదల చేయాలనీ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. పల్లవి ప్రశాంత్ అరెస్టును నిరసిస్తూ అతని బేషరత్ గ విడుదల చేయాలనీ సిద్దిపేటలో బి.ఆర్. అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు సీజన్లో కానీ అల్లర్లు తెలంగాణ రైతు బిడ్డడు పల్లవి ప్రశాంత్ విన్నర్ గ నిలిచినప్పుడే జరుగాల ఇదంతా చూస్తుంటే కక్షపురితమే నని అనిపిస్తుందని పల్లవి ప్రశాంత్ నిరుపేద ముదిరాజ్ కుటుంబంలో పుట్టడమే పాపమా బలహీన వర్గాలలో తెలివి పరులు ముందుకు రకూడదా అని అన్నారు. ప్రశాంత్ పైన పెట్టిన కేసులు ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయలని లేని పక్షంలో ముదిరాజులంతా ఏకమై రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడిగె ప్రశాంత్, సుతారి రాజు, పుల్లూర్ సుధాకర్, కండ్లకోయ బాలకృష్ణ, కోరబోయిన సుధాకర్, బోనాల శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## కొమ్మనపల్లిలో ఘనంగా గణిత దినోత్సవం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22:**

మండలంలోని కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలలో రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా గణితంలోని చతుర్విధ ప్రక్రియలైన కూడిక తీసివేత గుణకారం బాగాహారం వంటి ఆకృతులను పిల్లలు కనబరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చాట్ల దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలని, గణితంలో నిష్ణాతులైన ప్రతి విద్యార్థి సబ్జెక్టులతో పాటుగా జీవితంలో కూడా ఫలప్రదమైన జీవితాన్ని అనుభవిస్తాడని అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అంగన్వాడీ టీచర్ సునీత, ఆయా గమ్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి

**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 22:**



రెక్క ఆడితేగాని డొక్క అడని ఆటో డ్రైవర్లను ప్రభుత్వం నెలకి 3,000 రూపాయల భృతిని ఇచ్చి ఆదుకోవాలని, ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టడం వల్ల మహిళలు ఎవరు కూడా ఆటోలు ఎక్కడం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఆటోలని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నటువంటి ఆటో డ్రైవర్లు ఇ యం ఐ లు ఇంటి కిరాయిలు పిల్లల బడి ఫీజ్ లు చిట్టీలు కట్టే తరుణంలో చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఇల్లు గడవడం కూడా చాలా కష్టంగా ఉంది. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాలని వేములపల్లి మండలంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన అన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఎల్ఆర్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 22:**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన కానిస్టేబుల్ పొదిల శ్రీనివాస్ తండ్రి పొదిల సైదులు, తాళ్ళగడ్డకు చెందిన కాంగ్రెస్ నాయకులు బంటు లక్ష్మీనారాయణ తమ్ముడి కుమారుడు బంటు శ్రీకాంత్ స్వర్గస్థులు అవడంతో వారి పార్థివ దేహాలకి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి యల్ ఆర్ ) పూలమాలలు వేసి వారి ఇరువురికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారితో పాటు కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు బి యల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పూజారి దేవప్ప మృతికి కాంగ్రెస్ నేతల సంతాపం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ డిసెంబర్ 22:**

మక్తల్ మండల కేంద్రానికి చెందిన పూజారి దేవప్ప అనారోగ్యం కారణంగా మృతి చెందడం పట్ల గద్వాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ సరిత భర్త తిరుపతయ్య పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శుక్రవారం పూజారి దేవప్ప మృతి వార్త విన్న చైర్ పర్సన్ భర్త తిరుపతయ్య సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆర్ఎంపి, పిఎంపిల అసోసియేషన్ మండల అధ్యక్షులుగా ప్రకాష్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22:**

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల నూతన కమిటీని శుక్రవారం పట్టణ కేంద్రంలోని పాటిమీద దేవాలయంలో పాత కమిటీలను రద్దుచేసి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మాదారపు ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అబ్దుల్లా, కోశాధికారిగా దొంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుండాల వేణు, మంగళపల్లి ప్రకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల గ్రామీణ వైద్యుల అందరి సమక్షంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఉన్న సభ్యులు మరొక కమిటీకి మద్దతు పలకొద్దని, వ్యతిరేకిం చిన రూ.5 వేల జరిమానా విధించడం జరుగుతుంద న్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు కోట రాంబాబు

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22,మాగి ముఖేష్,బోనకల్లు ప్రతినిధి:**

మొదటిగా బోనకల్ మండలం పెద్దబీరువల్లి గ్రామంలో పిట్టల నవీన్,అరుణ దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం బోనకల్ మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులు కంటసాని అప్పారావు తల్లి కంటసాని లక్ష్మీనరసమ్మ ఇటీవలే అకాల మరణం పొందగా దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్,డా. గోంగూర వెంకటేశ్వర్లు, గొడుగు కృష్ణ,పిట్టల రామారావు, నరసింహారావు,రాములు నాయక్ ,షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన డొంకరోడ్డు తిరిగి అందుబాటులోకి

- ఇచ్చిన హామీ మేరకు తన సొంతపొలం భూ వితరణ చేసిన సర్పంచ్ భాగం శ్రీనివాసరావు
- ఏళ్ల తరబడి ఉన్న డొంకరోడ్డు అందుబాటులోకి రావడంతో రైతుల హర్షం

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22,మాగి ముఖేష్,బోనకల్లు ప్రతినిధి:**

మండల పరిధిలోని గోవిందపురం(ఏ)గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న డొంక రోడ్డు చెరువు అలుగునుండి దండుదారి ఆక్రమణ గురవడంతో చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతూ ఉండేవారు.ఇదిలా ఉండగా తన ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు డొంక రోడ్డును వెలుగులోకి తెచ్చేందుకు గత కొన్ని ఏళ్లుగా ప్రజలకూ అందుబాటులో ఉంటూ నిరంతరం డొంక రోడ్డు కోసం మండల స్థాయి రెవెన్యూ అధికారులను కలుస్తూ పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే...ఇదే డొంక రోడ్డుపై గత రెండు రోజులుగా గ్రామంలో రైతులతో కలిసి ఆక్రమణ గురైన డొంక రోడ్డును వెలుగులోకి తేవడమే కాకుండా తన సొంత వ్యవసాయ భూమి నుంచి ఏడు సెంట్ల భూమిని డొంక రోడ్డుకు భూ వితరణ చేయడంతో సుమారు 295 మీటర్ల పొడవు గల డొంక రోడ్డు రైతులకు అందుబాటులోకి రానుంది.గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు చొరవ మండల ప్రజా ప్రతినిధులు జెడ్పీటిసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల యొక్క చొరవతో తమకు గత కొన్ని ఏళ్లుగా ఇబ్బంద్ది పడుతున్న డొంక రోడ్డు అందుబాటులోకి రావడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.









**ఆనందంగా ఉంది: పోటు భాస్కర్ రావు,శంకర్ రావు,బసవయ్య (గ్రామ రైతు)**

### డొంక రోడ్డు అందుబాటులోకి రావడం

గత కొన్ని ఏళ్లుగా డొంక రోడ్డు ఆక్రమణకు గురవడంతో వ్యవసాయం పనులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని గ్రామ రైతులు కావూరి శంకర్ రావు,పోటు భాస్కర్ రావు,వడ్డేబోయిన బసవయ్య తెలిపారు.వ్యవసాయ పనులకు యంత్రాలు తీసుకువెళ్లేందుకు ఆల్లపాడు మీదగా జాలముడి కాలువ ద్వారా వస్తూ తమ పనులు చేయడం జరిగిందని కానీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తన ఎన్నికల్లో గ్రామ రైతులకి ఇచ్చిన మాట ప్రకారం డొంక రోడ్డు తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

# సమీక్షల పేరుతో బిఆర్ఎస్ నేతల సంతాప సభలు

- సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఇవ్వకుండా దాచిన మాజీ ఎమ్మెల్యే.
- ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో బాదితులందరికీ న్యాయం చేస్తాం.
- కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్.

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి.శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 22:**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన బిఆర్ఎస్ నేతలు సమీక్షల పేరుతో సంతాప సభలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు.శుక్రవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గత ఎన్నికల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఎంతో మందికి ఇచ్చానని అరిగిపోయిన టేపురికార్డు వలే మాట్లాడారని, కానీ నిజమైన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనా వారికి ఇవ్వకుండా దాచి పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్తకోటకు చెందిన రాజ గురువు అనే కిరాణం షాప్ యజమాని కుమార్తె ఐశ్వర్య ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని గ్లోబల్ హాస్పిటల్ లో చేరగా చికిత్స కోసం 9 లక్షల81,890 బిల్లు ఖర్చు అయిందని, ఈవిషయంపై అప్పటి ఎమ్మెల్యేని కలవగా తేదీ 15 డిసెంబర్ 2021 న సీఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేశారని , కానీ నేటి వరకు చెక్కు మంజూరు కాలేదని చెప్పుకుంటూ వచ్చారన్నారు. ఈవిషయంపై వారు మమ్మల్ని సంప్రదించగా తాము విచారణ చేయగా 13 జూన్ 2022న రెండు లక్షలు మాత్రమే మంజూరైందని, చెక్కు అప్పటి ఎమ్మెల్యేకి పంపించామని సెక్రటేరియట్ అధికారులు తెలిపారన్నారు. ఏడాదిన్నర కిందట మంజూరైతే నేటి వరకు మంజూరైన చెక్కు బాధితులకు ఇవ్వకుండా వారిని తీవ్ర మనోవేదనకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకటిన్నర సంవత్సర కాలంగా అతనికి మంజూరైన చెక్కు ఎందుకు ఇవ్వలేదో మాజీ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే గత పదేళ్లుగా నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులు తమకు అనుకూలంగా లేనివారికి, వారి అవినీతిని ప్రశ్నించే వారికి, అప్పటి ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు .అవినీతి, అక్రమాలతో పాటు ఇవన్నీ కూడా ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఓటమికి కారణమయ్యాయన్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈమధ్య బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని మండలాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాలలో ఓటమికి గల కారణాలు విశ్లేషించుకోకుండా సంతాప సభల మాదిరిగా ఏడుస్తున్నారని అది చూసి నియోజకవర్గ ప్రజలు సమీక్ష సమావేశాలా...లేక సంతాప సభలా అని నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.అదేవిధంగా నియోజకవర్గంలో చెక్కులు రాక సమస్యలు ఎదుర్కొంటున్న వారెవరూ అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ సర్పంచ్ బాలస్వామి, బాధితుడు రాజగురువు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బోయేజ్,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, హరీష్ రెడ్డి, ముంత లక్ష్మయ్య, సాయులు యాదవ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.









# అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి



**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 22**

అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి సహకారం అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల స్థాయి అధికారుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జడ్పీటీసీ చాంబర్ ఆఫీసును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అరాచక పాలనకు విముక్తి పొందేందుకు ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎంచుకున్నారని, అందుకు అధికారులు కృతనిశ్చయంతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో చిన్న చిన్న సమస్యల పై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన విసుక్కోకుండా అట్టి సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.లేనియెడల అట్టి సమస్యను నా దృష్టికి తేవాలని ఆయన అధికారులకు తెలిపారు.ఏది ఏమైనా నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.నియోజవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం శాఖల వారీగా అధికారులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కేవీ యన్ రెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ కిరణ్ మై, ఎంఈఓ శంకర్ నాయక్, మణిపాల్, మేఘనాథ్, డాక్టర్ నరేందర్, ఎపిఎం చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఐసిడిఎస్, ఈజీఎస్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

---

### ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో

## ప్రత్యేక కరోనా వార్డు






**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22:**

దేశంలో కరోనా కొత్త వేరియంట్-1 వేగంగా విస్తరిస్తోంది. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో వరంగల్ ఎంజీఎం వైద్యులు అప్రమత్తమైయ్యారు. ఎంజీఎం ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో 50 పడకలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామన్నారు. 70కిపైగా కోవిడ్ వెంటిలెటర్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారన్న ఆయన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. భూపాలపల్లి జిల్లా కు చెందిన 65 సంవత్సరాల వృద్ధురాలు కరోనా లక్షణాలతో ఎంజీఎంలో చేరినట్లు ఆయన వెల్లడించారు. మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రశేఖర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

---

## వరంగల్ ఎజిఎంలో రెండు కరోనా పాజిటివ్ కేసులు

**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 22:**

కరోనా కొత్త వేరియంట్ %జీచీ%-1 దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో 10 వెంటిలేటర్లు, 30 ఆక్సిజన్, 10 సాధారణ పడకలతో మొత్తం 50 పడకలతో ప్రత్యేక వైద్య సిబ్బందితో కోవిడ్ వార్డును ఏర్పాటు చేశామని ఆస్పత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అయితే, కరోనా మహమ్మారి వల్ల ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొత్త కోవిడ్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొా%ఎజిఎం ఆస్పత్రికి ఓపి విభాగం, అత్యవసర విభాగాలలో వైద్యులు రోగులను పరిశీలిస్తున్నప్పుడు అందులో కోవిడ్ అనుమానిత ముగ్గురిని ఆర్టిఫిషర్ టెస్ట్ నమూనాలను వరంగల్ కెఎంసి వైరాలజీ విభాగానికి పంపామని తెలిపారు. అందులో %=ూ% టెస్ట్ నెగిటివ్‌గా తేలిందని అన్నారు. బుధవారం రోజున ఆరు ఆర్టిఫిషర్ టెస్ట్ నమూనాలను పంపగా అందులో భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, గాంధీనగర్‌కు చెందిన 65 ఏళ్ల యాదమ్మకు, రాజేందర్ అనే వ్యక్తికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. యాదమ్మ ఒకరినే ఇన్ పేషెంట్ ఐసోలేషన్‌లో ఉంచామని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. రాజేందర్‌ను ఓపి పేషెంట్‌గా తగిన జాగ్రత్తలు చెప్పి ఇంటికి పంపామని అన్నారు.



నేటి ఫోకస్ న్యూస్

శనివారం 23, డిసెంబర్ 2023

# మనుస్మృతిని దహనం చేద్దాం.. సమసమాజాన్ని స్థాపిద్దాం..

- కులనిర్మూలనా పోరాట సమితి పిలుపు
- రేపు 25న అచ్చంపేట అంబేద్కర్ విగ్రహం ముందు మను ధర్మ శాస్త్ర ప్రతులను దహనం
- కుల నిర్మూలన పోరాట రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదునూరి లక్ష్మీనారాయణ



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 22:**

గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాల ముందు మనస్పూర్తిని దహనం చేద్దాం... సమ సమాజాన్ని స్థాపిద్దాం రండి అంటూ కుల నిర్మూలన పోరాట సమితి పిలుపునిచ్చింది. శుక్రవారం కుల నిర్మూలన పోరాట సమితి ఒక ప్రకటనలో తెలుపుతూ...నిమ్న జాతులు వేదాలు చదువరాదని, వినరాదని, చదివితే నాలుకలు తెగ్గోయాలని, వింటే చెవుల్లో సీసం కరిగించి పోయాలని మనుస్మృతి శాసించింది. నిమ్న జాతులు పైకొచ్చే అవకాశం లేకుండా అణగదొక్క బడేందుకు కారణమైన మనుస్మృతిని ఒహిరంగంగా తగులబెడుతున్నానని మహారాష్ట్ర లోని మహద్ గ్రామంలో 1925 డిసెంబర్ 25 నాడు వేలాది మందిని సమీకరించి వారి ముందు మనుధర్మ శాస్త్రాన్ని తగులబెట్టడం జరిగిందన్నారు. ఆ మహాను భావుని ఆశయాలు కొన సాగింపులో భాగంగా మనమంతా కలిసి డిసెంబర్ 25 నాడు అచ్చంపేట లోని అంబేద్కర్ విగ్రహం ముందు మనధర్మ శాస్త్ర ప్రతులను తగలబెట్టేందుకు కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటి సభ్యుడు ముద్దునూరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం లోని అంబేద్కర్ గ్రంథాలయం. లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... -మనుధర్మ శాస్త్ర నియమాలు ఈ ఆధునిక భారత దేశంలో కూడా మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతూ, దళితుల జీవితాలను అతలాకుతలం చేస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్శిటి లో పరిశోధన చేస్తున్న రోహిత్ వేములను కులం పేరుతో దూషించడమే కాకుండా, పందులను కాసుకుని బతికే తక్కువ కులం కొడుకులకు ఉన్నత చదువులెందుకని నానా దుర్భాష లాడి, చివరికి మానసిక వేదనకు గురి చేయడం వలన తన స్టడీ రూంలోనే ఉరి వేసుకుని చనిపోయాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలికను కామాందులు వెంటబడి తరుము తుంటే దేవుని గుడిలో దాక్కున్నా కూడా వదలకుండా రేప్ చేసి చంపేశారు. అగ్రకులాలు ఏర్పాటు చేసుకున్న మంచి నీటి కుండలోని నీరును త్రాగి నందుకు రాజస్థాన్ రాష్ట్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇందర్ మేఘవాల్ అనే విద్యార్థిని అతిధారుణంగా కొట్టి చంపారు ....కంచికచర్ల కోటేశు నుండి కల్వకోలు నామాల బాలస్వామి వరకు అగ్రకుల అహంకారులైన మనువాదులు ఎన్నో దారుణ మారణ కాండలు సృష్టించినా అడిగే దిక్కు లేకుండా పోయింది. అందుకే మనమంతా కలిసి మనువాదుల ఎత్తుగడలను ఎండగడుతూ... మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేద్దామని ఈ సంధర్భంగా ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి నాగర్ కర్నూలు జిల్లాలోని అంబేద్కర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యాయాలు, దళిత,కుల సంఘాల నాయకులు, మేధావులు వంద లాదిగా పాల్గొని విజయ వంతం చేయలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కులనిర్మూలనా పోరాట సమితి నాగర్ కర్నూలు జిల్లా నాయకులు మంతటి పర్వతాలు, ఎడ్ల సుల్తాన్, పెర్మల అనంతరాములు, సురేష్ లు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేసిన జడ్పిటిసి డాక్టర్ చెక్కుడు అనురాధ

- ప్రాథమిక పాఠశాలను సందర్శన.. బడి పిల్లలతో ముచ్చట..

**అచ్చంపేట (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 22**

అమ్రాబాద్ మండల జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ మండలంలోని తుర్కపల్లి గ్రామము సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందించడం జరిగినది దానితోపాటు గ్రామంలో ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనము, గ్రామ నర్సరీ క్రీడా మైదానము మరియు మండల పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల ఎంపీపీ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.







## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 22**

అచ్చంపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కుడిచేటి భరత్ బాక్సింగ్ పోటీలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాములు నాయక్ తెలిపారు . డిసెంబర్ 19 నుండి 20 వరకు వరంగల్ జిల్లాలోని తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ బాక్సింగ్ పోటీల్లో 42 కిలోల విభాగంలో పాల్గొని స్వర్ణ పతకం సాధించాడు. ఈ నెల 24 వ తేదీ నుండి 29 వరకు మహారాష్ట్రలోని అకోలా జిల్లా కేంద్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటాడని పేర్కొన్నారు. ఇతను రంగారెడ్డి జిల్లాలోని చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాక్సింగ్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్, పిఈటీ రమేష్ , పీడీ శ్రీశైలం, కోచ్ శివకుమార్, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ అభినందించారు.



## నల్లమల్ల అడవి ప్రాంతంలోని చెంచు గుడాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**అచ్చంపేట (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 22**

ఈరోజు అమ్రాబాద్ మండలం మల్లాపూర్ చెంచుగుడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోయిల శ్రీనివాసులు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు ఎలిమిలిటీ శ్రీశైలం ఆదివాసి గుడాలను సందర్శించడం జరిగింది పుల్లయ్యపల్లి సలేశ్వరం రాంపూర్ అప్పాపూర్ సంగిడి గుండాల వీర్లపెంట ఈ ఆదివాసి గుడాలలో అడవిలో నల్లమల్ల ప్రాంతంలో నివసిస్తున్న ఈ పేద ప్రజల సమస్యల పైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గసూచనలతో. ఆదివాసి మహిళలను అదేవిధంగా ప్రజలను కలిసి మాట్లాడడం జరిగింది వాళ్ల సమస్యలు మంచినీరు సమస్య విద్యుత్ సమస్య ఇండ్ల సమస్య పోడు భూముల సమస్య పట్టాలు అదేవిధంగా రేషన్ కార్డులు పెన్షన్లు ఆధార్ కార్డులు రోడ్డు సౌకర్యం దవఖాన సౌకర్యాల మీద తప్పకుండా అచ్చంపేట ఎమ్మెల్యే గారు స్పందించినరు వారికి న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది ఆదివాసిగూడలో ఉన్న జీవిస్తున్న ఆదివాసులుఎవరైనా అధైర్య పడొద్దు తప్పకుండా మీకు కావాల్సిన మౌలిక వసతులతో పాటు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సెక్స్ గ్యారంటీలో అమలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీకు హామీని ఇవ్వడం జరిగింది ధైర్యంగా ఉండండి అని తెలియజేశారు.











# ఘనంగా పీవీ.రావు వర్ధంతి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 22:**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ%శీ% దగ్గర మాలల దైవ సమానులు, వర్గీకరణను నేటికీ తిరస్కరించే విధంగా తిప్పి కొట్టిన మహనీయులు స్వర్గీయులు పీవీ నరసింహారావు 18వ. వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శు క్రవారం పివి రావు వర్ధంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మాలలు పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పెల్లి సుధాకర్ ఆదేశానుసారంగా వర్ధంతి వేడుకలను జరుపుకోవడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని డీకేఆర్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సత్తి మాట్లాడుతూ..... ఆనాడు పివి రావు మాలల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ మంచి మార్గంలో తీసుకువెళ్లి ఏకైక వ్యక్తి స్వర్గీయ పీవీ రావు అని కొనియాడారు. తధానంతరం కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకున్న శుభ సందర్భంగా మాలలకు మంత్రివర్గంలో అద్దంకి దయాకర్ కు సమూచిత స్థానం కల్పించినట్లయితే ప్రతిపక్ష దీటుగా ప్రశ్నించే నాయకుడు అద్దంకి దయాకర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించి మాలలకు మేలుకొల్పే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంత్రి చెన్నకేశవులు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు రఘునాథ్, హన్వాడ మండల అధ్యక్షుడు ధర్పల్లి బాలకృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు శివకుమార్, చెన్నయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు పెంటలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారులు



**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 22:**

ఫరహాబాద్ ఫారెస్ట్ ఫారెస్ట్ లోని చెంచు పెంటలను జిల్లా విద్యాశాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. పి వి టి జి హేబిటేషన్ లో పీఎం జెన్ మాన్ అమలులో విద్యాశాఖ ఆదివాసి జనాభా ఉన్న గ్రామాలలో పాఠశాలలు లేని చోట పాఠశాలలో నిర్మించుటకు ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల పిల్లల వివరాలు సేకరించుటకు అటవీ శాఖ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న అన్ని పెంటలను సందర్శించి వివరాలు సేకరించామని మండల విద్యాశాఖ అధికారి చంద్రుడు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టారియల్ ఆఫీసర్ నూరుద్దీన్ మరియు షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.



## పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ కార్యకర్త

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్**

అచ్చంపేట నియోజకవర్గం మన్నె వారి పల్లి గ్రామానికి చెందిన ఇరగదిండ్ల రాములు వారి కుటుంబ సమేతంగా మద్దిమడుగు అంజనేయ స్వామిని దర్శించుకుని గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కార్యకర్తగా ఉండి నల్లమల్ల ముద్దుబిడ్డ నల్లమల్ల వాసి ప్రజల పెన్నది డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గెలుపు కొరకు కృషి చేస్తూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రయత్నాలు చేస్తూ అచ్చంపేట గడ్డమీద కనివిని ఎరుగని భార్య మెజార్టీ సాధించినందుకు సంతోషిస్తూ ఎన్నికల సమయంలో అనుకున్న దాని ప్రకారం నల్లమల్ల మద్దిమడుగు పబ్బతి అంజనేయస్వామి కి 116 కొబ్బరికాయలు కొట్టి ముక్కు తీర్చుకొని వేద పండితుల ఆశీర్వాదము తీసుకోవడం జరిగినది.



## నాన్నంటే..

నా చిన్నతనంలో అమ్మని అడిగా
నాన్న అంటే ఏమిటి అని.!
తల పైకెత్తి చూపించింది
అతి పెద్ద ఆకాశాన్ని..
ఆ రోజు అనుకున్నా నాన్నంటే
తలెత్తుకునేలా చేసేవాడని అని.!

అక్కను అడిగా
నాన్న అంటె ఏమిటి అని..!
నాకు చూపించింది తనకు
కొత్తగా తెచ్చినా బంగారు నగని.!
ఆ రోజు అనుకున్నా
నాన్నంటే బంగారు గని అని.!!

పంతులు గారిని అడిగా
నాన్న అంటె ఏమిటి అని...
అతను చూపించాడు ఆ రోజు
నాకు కట్టిన స్కూలు ఫీజు
రశీదు కాగితాన్ని ఆ రోజు అనుకున్న
నాన్నంటే నా భవిష్యతుకు
దిక్సూచి అని.!

నేను నాన్నగా మారి...
నాన్నను నేను తెలుసుకునే
సమయానికి విది వక్రించింది
నా జీవితానికి నాన్నను దూరం చేసింది!

ఇప్పుడు నన్నడగండి గర్వంగా చెబుతాను
నాన్న అంటే ఎమిటో..?
నాన్నంటే కనిపెంచిన దేవుడని...!
నాన్నంటే కనిపించే దైవమని...!!



రచన: మీ...
పులేందర్
కస్తూరి.
చరవాణి
సంఖ్య:
9396814561
తొర్రూర్
టౌన్, మహబూబాబాబాద్